GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 12-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి


**తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు**

**విద్యా హక్కు చట్టం అమలులో ప్రభుత్వం విఫలం**

**ప్రతి పేద విద్యార్థికి విద్య హక్కు కల్పించాలి**

**చట్టాన్ని పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోండి**

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**




మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 11: తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ వ్యాపారంగా మారిపోతుండటాన్ని బీసీ యువజన సంఘం తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలోని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు కనీసం 25% సీట్లు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన ఉన్నా, తెలంగాణలో ఇది ఇంకా అమలవడం లేదని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్ల పేరిట భారీగా డబ్బులు వసూలు

# అనుమతి లేకుండా మద్యం వినియోగం..

నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన మద్యాన్ని వినియోగించడమే కాకుండా అబ్కారీ అనుమతి లేకుండా విందులో పెద్ద ఎత్తున మద్యం వినియోగించిన ఒక ఫంక్షన్‌హాల్‌పై శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు దాడులు జరిపారు. ఈదాడుల్లో రూ. 4లక్షల విలువ చేసే 64ఎన్‌డీపీఎల్ మద్యం సీసాలు, 3డ్యూటీపెయిడ్ మద్యం సీసాలు, కార్టన్ బీర్ సీసాలను సీజ్ చేశారు. డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కథనం ప్రకారం...మొయినాబాద్‌లోని గోలమారి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఒక విందులో నిర్వాహకులు ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా పెద్ద ఎత్తున మద్యం అతిథులకు సరఫరా చేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న అబ్కారీ డీటీఎఫ్ బృందం సదరు ఫంక్షన్‌హాల్‌పై దాడులు జరపగా నిర్వాహకులు అనుమతి తీసుకోకపోవడమే కాకుండా అక్కడ వినియోగిస్తున్న మద్యం కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌గా తేలింది. దీంతో డీటీఎఫ్ పోలీసులు ఢిల్లీకి చెందిన 60 బ్లాక్ లేబుల్ మద్యం బాటిళ్లు, గోవాకు చెందిన 4 బాటిళ్లు, తెలంగాణకు చెందిన 3 లికర్లు బాటిళ్లు, 12 బీర్ బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. అంతేకాకుండా నాన్‌డ్యూటీపెయిడ్ మద్యం వినియోగించిన వ్యక్తితో పాటు ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి లైసెన్స్ లేకుండానే ఫంక్షన్‌హాల్‌లో మద్యం వినియోగానికి అనుమతి ఇచ్చిన ఫంక్షన్‌హాల్ నిర్వాహకుడిపై కూడా కేసు నమోదు చేసినట్లు శంషాబా ద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు.

# ఎక్కడో దేశం నుండి వచ్చి ఇక్కడ దౌర్జన్యం చేయడమేంటి...?

**బెదిరింపులకు పాల్పడుతున్న రోహింగ్యాలపై చర్యలు తీసుకోవాలి : రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి**

**రోహింగ్యాలపై ఫిర్యాదు పోలీస్ స్టేషన్ లో చేసిన రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి**




**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి కొన్ని రోజుల క్రితం అక్రమంగా సంచరిస్తున్న రోహింగ్యాలపై సాక్షాదారాలతో తన ఫేస్బుక్ లో పోస్ట్ చేసినటువంటి వీడియోలపై శనివారం నుండి రోహింగ్యాలకు సంబంధించిన వ్యక్తులు పోస్ట్ చేసినటువంటి వీడియోలు పై రామకృష్ణారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కామెంట్లు పెడుతున్నారని ఆదివారం సదరు రోహింగ్యాల వ్యక్తులపై బాలాపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక బిజెపి నేతలతో కలిసి ఫిర్యాదు చేషేరు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి రోహింగ్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వారి కదలికలను గమనించాలని వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, శీను నాయక్, రాజ్ కుమార్, పవన్, చైతన్య, రమేష్ నాయక్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి బొడ్రాయి పండుగ లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

### డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపూర్, మే 11(క్రైమ్ మిర్రర్):** మునుగోడు మండలం కోతులారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి బొడ్రాయి పండుగ లో ఆదివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు నారాయణపుర్ వివిధ పార్టీల నాయకులు కలిసి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్,ప్రొఫెసర్ మాధగోని వెంకటేష్ గౌడ్,లు చామల కిరణ్ కుమార్ రెడ్డిని సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు %ం% శ్రీశ్రీశ్రీ కేదరేశ్వర స్వామి కోతులారం దేవాలయం చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓటికోటి శేఖర్, మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, నారాయణపుర్ మండలం సీనియర్ నాయకుడు ఎ నుముల శంకర్



రెడ్డి, ఉప్పల వెంకటేష్, నాగరాజు,ఉదయ్,కొండా శ్రీకాంత్ గౌడ్, నవీన్ గౌడ్, బానోతు కిరణ్ నాయక్, కోతులారం గ్రామస్తులు, బంధువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# టీఎస్సార్ రెసిడెన్సీలో మాతృ దినోత్సవ సంబరాలు

**కుత్బుల్లాపూర్, మే 11 (క్రైమ్ మిర్రర్) :** ఎన్ని యుగాలు మారిన ఎన్ని తరాలు దాటిన అమ్మ ప్రేమ లోని మాధుర్యం ఏమాత్రం తగ్గదని ఇప్ప రాకేష్ పటేల్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ డివిజన్ పరిధిలోని టీఎస్సార్ రెసిడెన్సి లో ప్రెసిడెంట్ రాకేష్ పటేల్ , వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ గౌడ్, ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రాకేష్ మాట్లాడుతూ అమ్మ ఈ సృష్టిలో తీయ్యని పదమని, వెలకట్టలేని ప్రేమకు, అపూర్వమైన బంధానికి ప్రతిరూపమని కొనియాడారు. మాతృమూర్తులందరికీ ఆయన మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాతృమూర్తుల గొప్పతనాన్ని వివరిస్తూ ఆయన మరిన్ని విషయాలు పంచుకున్నారు. "అమ్మ అమితమైన ప్రేమను, అంతులేని అనురాగాన్ని పంచుతుంది, ఆమె అలుపెరుగని ఓర్పుతో ఉంటుంది, ఒక అద్భుతమైన స్నేహితురాలు, అపురూపమైన కావ్యం, అరుదైన రూపం" అని ఆయన అన్నారు. గుడిలేని దైవంగా, కల్మషం లేని ప్రేమగా, అమృతం కన్నా తియ్యనైన పలుకుగా అమ్మను అభివర్ణించారు. స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపంగా, ఆప్యాయత, అనురాగాలకు చిరునామాగా అమ్మ నిలుస్తుందని ఆయన తెలిపారు. ఎన్ని యుగాలు మారినా, ఎన్ని



తరాలు దాటినా అమ్మ ప్రేమ మాధుర్యం మారదని ఆయన స్పష్టం చేశారు. ప్రాణం పోసిన దేవుడు కంటికి కనబడకుండా ఉండొచ్చేమో కానీ, తన ప్రాణం పణంగా పెట్టి జన్మనిచ్చిన తల్లి మాత్రం తన ప్రాణం ఉన్నంత వరకు బిడ్డ కోసం తపిస్తూనే ఉంటుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాధవ రావు, రమణ, రవీందర్ రెడ్డి, వేణు మాధవ్, రవీందర్ బాబు, చైతన్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

చేస్తుండటం, అధిక ఫీజుల వలన పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."విద్యని వ్యాపారంగా మార్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్న యాజమాన్యాలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే బీసీ యువజన సంఘం పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతుంది" అని అశోక్ హెచ్చరించారు. తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను చదివించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.ఈ సమావేశంలో జయరాజ్, మురళీ యాదవ్, ఉపేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడో దేశం నుండి వచ్చి ఇక్కడ దౌర్జన్యం చేయడమేంటి...?

**మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి కొన్ని రోజుల క్రితం అక్రమంగా సంచరిస్తున్న రోహింగ్యాలపై సాక్షాదారాలతో తన ఫేస్బుక్ లో పోస్ట్ చేసినటువంటి వీడియోలపై శనివారం నుండి రోహింగ్యాలకు సంబంధించిన వ్యక్తులు పోస్ట్ చేసినటువంటి వీడియోలు పై రామకృష్ణారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కామెంట్లు పెడుతున్నారని ఆదివారం సదరు రోహింగ్యాల వ్యక్తులపై బాలాపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక బిజెపి నేతలతో కలిసి ఫిర్యాదు చేషేరు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి రోహింగ్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వారి కదలికలను గమనించాలని వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, శీను నాయక్, రాజ్ కుమార్, పవన్, చైతన్య, రమేష్ నాయక్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట మండలం కురుమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. మణికొండ కురుమ సంఘం చైర్మన్ బి.జైసింద్‌రావు ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి.భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా రమేష కోశాధికారిగా రత్నాకర్, కార్యదర్శిగా హరికృష్ణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఈ.యాదయ్య, పి.మల్లేష్, బి.శ్రీరాములు, బి.ముత్యాలు, డి.రాజు, సి.బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణులైన విద్యార్థులకు న్యాయం జరగాలి

### శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఉత్తీర్ణులైన విద్యార్థులకు అర్హత ఉన్నవాళ్ళకు న్యాయం జరగాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పేర్కొన్నారు. ఆదివారం నాడు ఆయన వి లో క్ ం ల తో మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పారదర్శకత పా టి ం చా ల ని తెలిపారు. ఉస్మానియా య ూ ని వ ర్సి టీ కి అనుబంధంగా ఉన్న విద్యా సంస్థ ఠాకూర్ హరి ప్రసాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్, దిల్షుక్ నగర్, హైదరాబాద్ లో ఎమ్ పిల్ (క్లినికల్ సైకాలజీ) కోర్స్ 2024-25 విద్యా సంవత్సరం అడ్మిషన్లపై తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. డైరెక్టర్, ఓయూ అడ్మిషన్లు పర్యవేక్షణలో జరగవలసిన అభ్యర్థుల ఎంపికా విధానంలో పారదర్శకత లేదని, ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని ఒక విద్యార్థి హైకోర్టుని ఆశ్రయించడం జరిగింది. సీట్ల సంఖ్య, రిజర్వేషన్ విధానం, లోకల్ కోటా, కాలేజీ యాజమాన్యపు కోటా సీట్ల సంఖ్య, ఉమెన్స్ కోటా, ఉత్తీర్ణత మార్కులు, అభ్యర్థులు సాధించిన మార్కులు, ర్యాంకుల కేటాయింపు, కట్ ఆఫ్ మార్క్స్, మొదలగు కీలక విషయాలతో విధి విధానాలు పాటించకుండానే, యూనివర్సిటీ డైరెక్టరేట్ అడ్మిషన్స్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు అభియోగించడం జరిగింది. ఈ నెల ఆరవ తారీఖు కొంతమంది అభ్యర్థుల ఎంపిక డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ చేపట్టారని తెలిసింది. ఈ పిటిషన్ లో రిజిస్ట్రార్, డైరెక్టర్ (అడ్మిషన్లు), ఉస్మానియా యూనివర్సిటీ, కాలేజీ యాజమాన్యము, ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చడం జరిగింది. కాగా, దీనిపై హైకోర్ట్ ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేస్తూ, అడ్మిషన్ల ప్రక్రియంతా హైకోర్ట్ తుది తీర్పుకి లోబడి ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు వచ్చిన తర్వాత కూడా డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ 13.05.2025బీ ఉ. 11 గంటలకు మరికొంత మంది అభ్యర్థుల ఎంపిక కోసం షెడ్యూల్ విడుదల చేయడం గమనార్హం. అడ్మిషన్ల ప్రక్రియలోని గందరగోళం మరియు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో 11.04.2025 రోజున ఈ కోర్స్ కోసం ఎంట్రన్స్ పరీక్ష రాసిన విద్యార్థులలో తీవ్ర అయోమయం నెలకొంది.

# ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**షరతులు లేని రుణాలు తక్షణమే మంజూరు చేయాలి ?**

**సింగరాజుల ఆంజనేయులు**

**నాగర్ కర్నూల్,మే 11(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు ఉచిత కరెంటు బిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాలకృష్ణ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గోవింద బాలస్వామి,మండల అధ్యక్షులు కొత్త మల్లేష్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులకు బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు ఇచ్చి వృత్తిని ప్రోత్సహించాలని బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గతంలో రెండు సార్లు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కలిసి చెప్పడం జరిగింది కావున ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగ యువతకు, వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



సింగరాజుల ఆంజనేయులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో రజక వృత్తిదారులు ఉచిత విద్యుత్ బిల్లులు వెయ్యి లలో బిల్లులు రావడంతో విద్యుత్ అధికారుల నుంచి తీవ్ర ఒత్తిడికి గురైతున్నారు కావున తక్షణమే ఉచిత విద్యుత్ బిల్లుల బకాయిలు విడుదల చేసి మాకు న్యాయం చేయాలని బీసీ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుణ సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి జాజిమొగ్గ రాములు,బొమ్మకంటి సైదులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జనగాం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**సంస్థాన్ నారాయణపూర్,మే 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని జనగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో కలియ తిరుగుతూ పాత విషయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



శ్రీనివాస్ ,క్రిష్ణ ,శేఖర్, వేణు, మహేష్, సలీమా నాగభూషణం, విద్యార్థులు పాల్గొనారు.

# నాగార్జున సాగర్ బుద్ధవనంలో భారీ బందోబస్తు..



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిస్ వరల్డ్ 2025 లో భాగంగా, సోమవారం నాగార్జున సాగర్ బుద్ధవనాన్ని మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందర్శించనున్నారు.. ప్రపంచ సుందరీమణుల సాగర్ సందర్శిస్తున్న సందర్భంగా, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు.. ఈ భద్రతా దృష్ట్యా బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏరియా డామినేషన్ బృందాల చేత విస్తృత తనిఖీలను జిల్లా పోలీసు యంత్రాంగం చేపడుతున్నారు.. నాగార్జునసాగర్ లో దాదాపు 1000 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తుకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.. ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని, ప్రపంచ సుందరీమణుల సందర్శనలో భాగంగా బుద్ధవనం ప్రాంతాలలో డ్రోన్లను నిషేదించినట్లు తెలిపారు.. సోమవారం జరగబోయే కార్యక్రమంపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు..



## ఘనంగా కోనపురి రాములు వర్ధంతి

**క్రైమ్ మిర్రర్, వలిగొండ :** వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత కోనపురి రాములు 11వ వర్ధంతిని బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు ఆయన స్తూపానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం, కోనపురి కవిత, తుమ్మల వెంకటరెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, కొమురెల్లి సంజీవరెడ్డి, పల్సం రమేష్, పడమటి మమత, ఐటి పాముల సత్యనారాయణ ముద్దసాని కిరణ్ రెడ్డి కల్లెం మారయ్య గూడూరు శేఖర్ రెడ్డి, పల్లెర్ల రామచంద్రం పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నృసింహస్వామి జయంతి



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామం పరిధిలోగల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీ నృసింహస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 కళాశాలతో అభిషేకం, శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం, పల్లకి ఊరేగింపు సేవ ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు, దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీ కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి , వెంకటాపురం గ్రామ%శీ% మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం, బోడ సుదర్శన్,తోట నాగయ్య, అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## తరకమ్మ కుటుంబానికి పరామర్శ

**క్రైమ్ మిర్రర్ మద్దిరాల :** మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన గద్దం నర్సయ్య, సతీమణి గద్దం తారకమ్మ పదవరోజు కార్యక్రమానికి హాజరై తారకమ్మ కుటుంబానికి మనోధైర్యం



కల్పించిన బంధుమిత్రులు. తారకమ్మ కుమారులు కృష్ణ, సిద్దు, దామోదర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నాగన్న, యల్లయ్య, పెరమయ్య, ఎల్లయ్య, రమేష్, శీను, రాములు, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు

# నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వైభావంగా మాతృ దినోత్సవం వేడుకలు





**తల్లి త్యాగాలకు కృతజ్ఞతగా పాదపూజలు, సత్కారాలు**

**తల్లి సేవలు అమూల్యమైనవి ఁ-మాతృదినోత్సవంలో సందేశాలు**

**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్, భావన ఋషి కాలనీలో మాతృదినోత్సవాన్ని నవ యువ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో జరిగింది. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి నేత అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ సమర్థంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్పీ తిరుపతమ్మ, ఆశావర్కర్ లక్ష్మి తల్లులకు పాదపూజ చేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. క్లబ్ విద్యార్థులు తమ తల్లులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సేవా భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రద దేవిని కూడా పాదపూజ చేసి సత్కరించారు. ఆమె మాట్లాడుతూ.. తల్లి ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు. తల్లి త్యాగాలు, సేవలు మన జీవితానికి వెలకట్టలేని వరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ నేత మాట్లాడుతూ... తల్లి సేవ పుణ్యఫలాలు ఇస్తుంది. తల్లి ప్రేమ అమూల్యమైనది అని అన్నారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ నేత, సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... మాతృభక్తిని పెంపొందించే ఉద్దేశంతో



ఈ వేడుకలు నిర్వహించాం అని తెలిపారు.వేడుకల్లో తిరుపతమ్మ, హేమలత, వందన, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. తల్లి ప్రేమ గురించి పాటలు, ప్రసంగాలు వినిపించారు. పండుగ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం అందరిలో తల్లి పట్ల గౌరవాన్ని పెంపొందించింది. తెలంగాణ పద్మ శాలి సహాయ కార్యదర్శి కాశీగారి యాదగిరి నేత, అదేట్ల నరేష్, ఆడికే శ్రావణి,అంకం భార్గవి ఆశ వర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తూర్కాశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హైదర్ అలీ ఏకగ్రీవం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** చర్లపల్లి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దల సమక్షంలో తూర్కాశ సంక్షేమ సంఘం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామ కమిటీ ఎన్నిక.తూర్కాశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, చర్లపల్లి గ్రామ కమిటీని ప్రజలు, గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ స్థాయి కమిటీ:అధ్యక్షుడు: సయ్యద్ హైదర్ అలీ ఉపాధ్యక్షుడు: హైదర్ సయ్యద్ హుస్సేన్ సలహాదారులు: సయ్యద్ మంజ్లా హైదర్ ప్రధాన కార్యదర్శి: సయ్యద్ సాదుల్ల కోశాధికారి: హైదర్ సయ్యద్ కార్యదర్శి: చోట హైదర్ గ్రామ అభివృద్ధి, సంక్షేమానికి ఈ నూతన కమిటీ కార్యాచరణ మార్గదర్శిగా ఉండాలని తూర్కాశ సంక్షేమ సంఘం ఆశిస్తుంది.ఈ ఎన్నికల్లో ప్రజలు, గ్రామ పెద్దలు సమిష్టిగా పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సార్వత్రిక సమ్మె కరపత్రాల విడుదల

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రజాస్వామ్య దేశంలో బానిసలుగా మార్చే, 4 లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు రైస్ మిల్లు, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటీయు)సభ్యులతో కలిసి సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు తర్వాత ఎందరో కార్మిక నాయకులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల విధానం తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయడం విడ్డూరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక యూనియన్ల రిజిస్ట్రేషన్లు, కార్మిక సమ్మె హక్కులను పాలకులు కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అజీజ్ ,కార్యదర్శి కొండ్రెడ్డి నరసింహ, యూనియన్ నాయకులు అవిశెట్టి క్రిష్ణ,గునగంటి కృష్ణయ్య, పుల్లెంల యాదయ్య, పండుగ క్రిష్ణ,జడల ఊశయ్య, శివ, రవీందర్ రెడ్డి, అంజయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు వినతి పత్రం .

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం లో తెలంగాణ జనసమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చినటువంటి తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కలిసి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు . తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2000 మంది మీటర్ రీడింగ్ కార్మికులు పనిచేస్తున్నారని , ప్రభుత్వ సంస్థ అయిన విద్యుత్ సంస్థల్లో దాదాపు 23 సంవత్సరాల నుండి మీటర్ రీడింగ్ తీసే పనిని చేస్తూ సంస్థకు ఆదాయాన్ని సమకూరుస్తూ, అత్యంత ముఖ్యమైన విధులు నిర్వహించడం జరుగుతుందని, సంవత్సరాలుగా సదరు సంస్థలు మా సేవలను వినియోగించుకుంటున్నాయి కానీ మాకు తగిన న్యాయం చేయడం లేదని , తెలంగాణ రాష్ట్రం వస్తే మా జీవితాలు బాగుపడతాయని, తెలంగాణా రాష్ట్రం కోసం అన్ని సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని రకాల ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని, గత ముఖ్యమంత్రి కి ఎన్నిసార్లు విన్నవించినా మా సమస్యలను ఏ మాత్రం ఖాతరు చేయలేదని , తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తూ బంగారు తెలంగాణాను సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని , కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉండి ఎంఎల్సీగా ఉన్న తమరు మా యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని భావిస్తున్నామని అన్నారు . పీసురేటు విధానం రద్దు చేయాలి , నెలవారీ పని దినాలు కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలి , ఈపీఎఫ్ , ఈఎస్ఐ లతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి మా 2000 కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిఎన్ పి డి సి ఎల్ అధ్యక్షులు వెలిచేటి రాజా , రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య, నాగేశ్వరావు, అనిల్, మల్లేశ్వరరావు, వంశీ, నాగార్జున, బాలు, నరేష్ , నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు .



## మెంచు సత్తెమ్మ కు ఘనంగా నివాళులు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన రిటైర్డు హెడ్మాస్టర్ మెంచు కనకమల్లు సతీమణి సత్తెమ్మ ఇటివలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారు పలువురు నాయకులు మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాస శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి శ్రవణ్ కుమార్, డాక్టర్ కొమ్ము నగేష్, జైభీమ్ యూత్ అధ్యక్షులు కొమ్ము వెంకటేష్, కొమ్ము సురేష్, ఇరుగు మల్లయ్య, కొమ్ము రవీందర్, కనిగంటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా శ్రీ దూళ్ళ గుట్ట బాల ఉగ్ర లక్ష్మీనరసింహ కళ్యాణం

**కోదాడ మే 11 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలోని కొలువై ఉన్న శ్రీ దూళ్ళగుట్ట బాల ఉగ్ర లక్ష్మినారాసింహా స్వామి కళ్యాణం వేలాదిమంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా దేవాలయ లో ఉన్న స్వామివారి కళ్యాణమండపం నందు ఆదివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆదివారం స్వామి వారి కళ్యాణం కనుల పండుగగా వేలాది మంది భక్తుల మధ్య నిర్వహించామని తెలిపారు అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు





# అమ్మ ప్రేమకు మించిన ప్రేమ సృష్టిలో ఏదీ లేదు

### అమ్మ ప్రేమలో స్వార్థం ఉండదు: యేసయ్య

**కోదాడ మే 11 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: అమ్మ ప్రేమకు మించిన ప్రేమ ఈ సృష్టిలో ఏదీ లేదు అమ్మ ప్రేమ తేనెకంటే తీయదని స్వచ్ఛమైనదని కోదాడ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ యేసయ్య అన్నారు ఆదివారం పట్టణంలోని స్థానిక నయా నగర్ నందు గల బాప్టిస్ట్ చర్చిలో మదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ మైనారిటీ కోఆప్షన్ సభ్యురాలు ఒంటిపాక జానకి యెసయ్య పాల్గొని సంఘంలో ఉన్న తల్లులను ఘనంగా సన్మానించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మాతృమూర్తికి మించిన దైవం ఈ ప్రపంచంలో ఎవరూ లేరని తన ప్రాణాన్ని పణంగా పెట్టి జన్మనిచ్చే సంతోషించేది ఒక్కమాతృమూర్తి అని గుర్తు చేశారు క్రైస్తవ తల్లులు తమ పిల్లల అభివృద్ధికి మంచి ప్రవర్తన కోసం ప్రత్యేక ప్రార్థనలు



చేస్తురని తెలిపారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు, సీత , జగ్గునాయక్, మేరమ్మ, లలితాంబ ,భారతమ్మ, స్రవంతి ,సువార్తమ్మ ,గురవమ్మ, మెరీనా రాణి, సలోమి పాల్గొన్నారు

# టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలలో రేస్ కళాశాల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన బాణాల వసంత వెంకటరెడ్డి -

**కోదాడ : మే 11 (క్రైమ్ మిర్రర్ ):** టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంజనీరింగ్ కోర్సుల మరియు ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో ఎంట్రన్స్ నిర్వహించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302 వ ర్యాంక్, పోసాని వంశీ1881వ ర్యాంక్, పల్లా సూర్య ప్రకాష్ 2976 వ ర్యాంక్, యలగొండ దీపిక 3125 వ ర్యాంక్, కట్టమూరి కీర్తన 4410 వ ర్యాంక్, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871 వ ర్యాంక్, కుసుమ వీక్షిత 4921, జనగం ఓజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్7731, బి. శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ, మరియు రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్



విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండల కురుమ సంఘం నూతన కార్యవర్గం

### శంకర్ పల్లి కురుమ సంఘం అధ్యక్షులు బండ మిది వెంకటేష్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆదివారం శంకర్పల్లి మండల కురుమ సంఘం సర్వసభ్య సమావేశము మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఇటీవల శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడి గా వెంకటేష్ ఎన్నికయ్యారు ఆయన ఆధ్వర్యంలో శంకర్పల్లి కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు కిష్టగోని సదానందం, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు సమక్షంలో కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు. బండమీది వెంకటేశం మోకిలా ఉపాధ్యక్షులు మోత్కుపల్లి అశోక్ జన్వాడ, ధరణి రాజు పిల్లిగుండ్ల , గంగ్యడ శ్రీశైలం మాసాని గూడ జానంపేట మల్లేశం సింగపురం, ప్రధాన కార్యదర్శిదమోత్కుపల్లి మహిపాల్ కొండాకల్ , సంయుక్త కార్యదర్శులు చీర శ్రీనివాస్ శేరిగూడ , నర్సింలు గాజులగూడ, గణేష్ కొండకల్ చీర సాయికుమార్ గోపులారం , కోశాధికారిజి మొద్యగు వెంకటేశం పర్వేద కార్యదర్శులు సంకేపల్లి శేఖర్ , వెంకటేశం టంగుటూరు, మంగళవారం చంద్రశేఖర్ మహాలింగాపురం, సలహాదారులు ఎన్కె పల్లి రామచంద్రయ్య పొద్దుటూరు , పీర్ల నర్సింలు మాజీ ఎంపీపీ వెంకటేశం, కంటి జంగయ్య బుల్కాపురం మొద్యగు చేన్నయ్య కొత్తపల్లి, బాల్రాజ్ హుస్సేన్పూర్, ధరణి నర్సింలు పిల్లిగుండ్ల, కాంట నర్సింలు జన్వాడ , దేవ ఈశ్వరయ్య బుల్కాపురం, బచ్చుగొల్ల శ్రీశైలం శంకర్పల్లి , రాజమౌళి వెల్వర్తి, ధరణి ఎల్లయ్య పిల్లిగుండ్ల వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పుస్తెమెట్టులు సహాయం చేసిన నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్

**గండిపేట్(క్రైం మిర్రర్):** పేద ఆడపిల్లల పెండ్లిళ్లకు తనవంతు సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన దార అంతయ్య, సుమిత్రల కుమార్తె వివాహానికి పుస్తె మెట్టలు బ్యాగరి విష్ణువర్ధన్ ఆదివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు తనవంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఆడపిల్లల పెండ్లిళ్లకు పుస్తెమెట్టులను అందజేసి




సహాయపడుతున్నారన్నారు. ఇప్పటికే చాలా మందికి సహాయం చేశానని రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా సహాయం చేయనున్నట్లు తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో రెగ్యులర్ గా ఉన్న బీ ఎస్సీ (అగ్రికల్చర్), కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సులకి అదనంగా 2025- 26 విద్యా సంవత్సరం నుంచి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆస్ట్రేలియా లోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం(డబ్ల్యుఎస్‌యూ) తో కలసి నాలుగు సంవత్సరాల బీ ఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు ప్రారంభించనుంది. విద్యార్థులు నాలుగు సంవత్సరాల కోర్సు వ్యవధి లో మూడు సంవత్సరాలు పీజేటీఏయూ లోనూ,ఒక ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం లోనూ విద్య అభ్యసిస్తారు. తద్వారా రెండు విశ్వవిద్యాలయాల్లోనూ విద్యనభ్యసించే అవకాశం విద్యార్థులకి కలుగుతుంది. అదే విధంగా విద్యార్థులు ఎంఎస్సీ కూడా చదవాలని భావిస్తే మరో ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం(డబ్ల్యుఎస్‌యూ)లో చదువవలసి ఉంటుంది. తద్వారా బీ ఎస్సీ డిగ్రీ పీజేటీఏయూ నుంచి, ఎంఎస్సీ డిగ్రీ వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం నుంచి పొందే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఎవరైనా విద్యార్థులు పీజీ తర్వాత కూడా వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం లో పీ హెచ్ డీ కూడా చేయదలచుకుంటే ఎటువంటి రుసుములు లేకుండా స్కాలర్ షిప్ సాయం తో పీ హెచ్ డీ పూర్తి చేయవచ్చు.ఈ అంశాల పై రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందం కుదిరే ప్రక్రియ తుది దశ లో ఉందని పీజేటీయఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. ఈ వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం అందించే అన్ని వ్యవసాయ కోర్సులకి భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) గుర్తింపు ఉందని జానయ్య పేర్కొన్నారు.ఈ మేరకు ఐసీఏఆర్, డబ్ల్యుఎస్‌యూ ల మధ్య గత సంవత్సరం ఒక ఒప్పందం కూడా కుదిరిందని జానయ్య వివరించారు. ఈ ప్రత్యేక కోర్సుల ప్రవేశాల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జానయ్య తెలిపారు.

### ఎంసెట్ ర్యాంకర్లకి అభినందనలు-జానయ్య

ఈరోజు విడుదల చేసినఎంసెట్-2025 ఫలితాలలో పాస్ అయి ర్యాంకులు సాధించిన వారికి జానయ్య అభినందనలు తెలిపారు. పీజేటీఏయూ లో రెగ్యులర్, ప్రత్యేక కోటా సీట్లని పెంచడం తో పాటు, ఫీజులు కూడా తగ్గించామని జానయ్య వివరించారు. కొత్త కళాశాలలు కూడా రానున్నాయన్నారు.ఈ కోర్సుల్లో ప్రవేశాల కోసం అదే విధంగా ఎన్ఆర్ఐ కోటా ప్రవేశాల కోసం ఈ వారంలోనే నోటిఫికేషన్ రానుందని జానయ్య ప్రకటించారు.

రాష్ట్రం లో ఐసీఏఆర్ గుర్తింపు,అనుమతి లేని చాలా ప్రయివేటు సంస్థ లు బీ ఎస్సీ కోర్సు లలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ లు ఇస్తున్నాయని వాటి పట్ల విద్యార్థులు, తల్లితండ్రులు అప్రమత్తం గా ఉండాలని జానయ్య సూచించారు. రాష్ట్రం లో బీ ఎస్సీ (అగ్రికల్చర్) విద్య కోర్సు అందించేందుకు ఐసీఏఆర్ గుర్తింపు, అనుమతి ఒక్క పీజే టీ ఏ యూ కి మాత్రమే ఉన్నాయని విద్యార్థులు, వారి తల్లి తండ్రులు గుర్తించాలని ఉప కులపతి ఆల్దాస్ జానయ్య వివరించారు.

# ముగిసిన ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిఅండ్‌టి కాలనీలో ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్‌ను షేక్ ఫైసల్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొపెసర్ స్పీకర్ డాక్టర్ ఫహమక్తర్, ప్రొఫెసర్ పిఅండ్‌టి కాలనీ ఎస్ డబ్ల్యు అసోసియేషన్ అధ్యక్షులు నదీమ్ హజరై మసీదు కమిటీ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జె.బి.అబ్దుల్ హఫీజ్ ఖాన్, కుద్బుద్దీన్, మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి షఫీ, ప్రధాన కార్యదర్శి జెబి ఆలంఖాన్, ట్రెజర్ ఉస్మాన్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.





# మదర్స్ డే సందర్భంగా బన్సీలాల్ నగర్‌లో ప్రత్యేక కార్యక్రమం

**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్, బుద్వేల్ బన్సీలాల్ నగర్‌లో ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీనివాస సేవా సమితి ఫౌండర్ రేణుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆయా వారి నివాసంలో నిర్వహించబడింది. తల్లుల ప్రేమ, త్యాగం, సహనాన్ని గుర్తు చేస్తూ, వారిని గౌరవించే విధంగా ఈ వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా చిన్నారులు తల్లులకు అంకితంగా పాటలు, నాటికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. రేణుక శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లుల ఆత్మీయతను గుర్తుచేసే ఈ రోజు మన జీవితాలలో ఎంతో ప్రత్యేకమైనది. వారిని గౌరవించటం మన బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన మాతృమూర్తులకు పూలమాలలు వేసి సన్మానించారు. స్థానికులు, సమితి సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# ఎంసెట్ ఫలితాలలో కవితా - శ్రీ విద్యా కళాశాలల విద్యార్థుల అత్యుత్తమ ప్రభంజనం

**కోదాడ : మే 11 (క్రైమ్ మిర్రర్ ):** కోదాడ కవిత - శ్రీవిద్యా కళాశాలల ఎంసెట్ ఫలితాలలో విద్యార్థుల అత్యుత్తమ ప్రభంజనం.ఆదివారం ప్రకటించిన ఎంసెట్ ర్యాంకుల ఫలితాలలో కవితా- శ్రీ విద్యా కళాశాల విద్యార్థులు పొనగండ్ల ఉమేష్ రెడ్డి 3527 వ ర్యాంక్, ఎలమర్తి ప్రహర్షిని 7954 వ ర్యాంక్, ధరూరి బద్రీనాథ్ 8532 వ ర్యాంక్ ,కుంభజడ సౌమ్య 91 31 వ ర్యాంక్,ఎం.గాయత్రి 11 170 వ అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను శ్రీ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, కవిత కళాశాల ప్రిన్సిపాల్ గద్దె రఘు, కళాశాలల కరస్పాండెంట్ మాదల శ్రీధర్, మరియు అధ్యాపకులు అభినందించారు.

# మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహపూరితంగా పోటీలు

**విజయం సాధించిన మణికొండ టీమ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అల్కాపూర్‌లో గల జయశంకర్ పార్కులో బాల్ బ్యాడ్మింటన్ ఆటలు జరిగాయి. సంస్థ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో సంస్థ ప్రస్తుత అధ్యక్షుడు గోల్డ్ మెడలిస్ట్ రాంమోహన్‌రావు, మాజీ అధ్యక్షుడు ఆనంద్‌రావుల నేతృత్వంలో స్నేహపూర్వక బాల్ బ్యాడ్మింటన్ ఆట నిర్వహించారు. మణికొండ ఆటగాళ్లు శ్రీనివాస్‌రావు, రమేష్, రామిరెడ్డి, మాధవరెడ్డి, శ్రీకృష్ణ, సీతారామరాజు, దేవేందర్‌రెడ్డిలు పాల్గొనగా పరిగి తరపున శ్రీశైలం, హరిలాల్, కిష్టయ్య, శంకర్, జె.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. రసవత్తరంగా సాగిన మూడు ఆటలలలో మొదట మణికొండ వారు తరువాత పరిగి వారు గెలుపొందగా మూడవ మ్యాచ్ మణికొండ వారు కైవసం చేసుకున్నారు. తదనంతరం ఈ మధ్య కాలంలో కేరళలో పాన్ ఇండియా మాస్టర్స్ ఆధ్వర్యంలో జరిగిన 4వ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 2025 పోటీలలో పాల్గొని నాలుగు బంగారు పతకాలు సాధించిన మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామ్మోహన్‌రావును సంస్థ సభ్యులు అభినందించి సన్మానించారు.

